క్లుప్తంగా

యాచారం పోలీసుల కొత్త ఫోన్ నంబర్లు

యాచారం: యాచారం పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలు, మొబైల్ వాహనాలకు కొత్త ఫోన్ నంబర్లు వచ్చినట్లు సీఐ లింగయ్య తెలిపారు. ఈ నంబర్లను మండల ప్రజలు నమోదు చేసుకుని అత్యవసర సమయాల్లో సంప్రదించగలరని అందించాలని సూచించారు.

1. ఎస్‌హెచ్‌ఓ లింగయ్య - 8712662363
2. అడ్మిన్ ఎస్ఐ ప్రసాద్ - 8712662379
3. ఎస్ఐపీ వెంకటనారాయణ- 8712662377
4. ఎస్ఐపీ శంకరయ్య - 8712662380
5. ఎస్ఐపీ గోపాల్ - 8712662378
6. పీఎస్ మొబైల్ నంబర్ - 8712662657
7. మొబైల్-1 - 8712662659
8. మొబైల్-2 - 872662658

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ అనురాధ

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.26 వేలు మంజూరయ్యాయి. ఆమనగల్లు పట్టణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ లబ్ధిదారుడు శ్రీనివాస్‌రెడ్డికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు ఉప్పల రాములుయాదవ్, రూపం వెంకట్‌రెడ్డి, రమేశ్‌నాయక్, పరమేశ్, పవన్‌కళ్యాణ్, వడ్డె వెంకటేశ్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నారు: సీపీఐ



మాట్లాడుతున్న ఆందోజు రవీంద్రాచారి

హయత్‌నగర్: ఎన్నో త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి అన్నారు. మేడే సందర్భంగా సోమవారం హయత్‌నగర్‌లోని కార్మికుల అడ్డా వద్ద మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ శక్తులకు కేంద్రం సహకరిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. నాయకులు సుక్రునాయక్, రంగారెడ్డి కార్యవర్గ సభ్యులు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొహెడాలో..

కొహెడాలోని లారీ డ్రైవర్స్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్మికులు ఐక్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండల రైతుబంధు కన్వీనర్ బల్‌దేవ్‌రెడ్డి పాల్గొని జెండాను ఎగురవేశారు.

ఆర్థికసాయం అందజేత



లింగస్వామికి నగదు అందజేస్తున్న అసోసియేషన్ నేతలు

ఇబ్రహీంపట్నం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆరుట్ల గ్రామానికి చెందిన పెయింటర్ లింగస్వామికి నవరంగ్ వెల్ఫేర్ పెయింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి పాండు, సభ్యులు పాపయ్య, భిక్షపతి, అశోక్, సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు



అంధ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌టీపీ నేతలు

ఇబ్రహీంపట్నం: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం వైఎస్సార్ టీపీ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువజన విభాగం కార్యవర్గ సభ్యుడు తాళ్ల అఖిలేష్ ఆధ్వర్యంలో వినోభానగర్‌లోని స్ఫూర్తి జ్యోతి అంధుల ఆశ్రమంలో బర్త్ డే కేక్‌ను కట్ చేసి, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బి.పవన్, శేఖర్, సందీప్ కుమార్, నితిన్, శ్రీకాంత్, శరత్, ఫౌండేషన్ సభ్యులు ధన్‌రాజ్ పాల్గొన్నారు.



యాచారం: ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, ప్రజా సంఘాల నేతలు



తుర్కయంజాల్: కార్మికులతో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

ఐక్యమత్యంతోనే సమస్యల పరిష్కారం

ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని వాడవాడలా సోమవారం మేడే(కార్మికుల దినోత్సవం)ను ఘనంగా నిర్వహించారు. సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ తదితర ప్రజాసంఘాలు, పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పలుచోట్ల కార్మిక జెండావిష్కరణ, ర్యాలీలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్మికులు ఐక్యంగా ఉండి డిమాండ్లను పరిష్కరించుకోవాలని కార్మిక సంఘం నేతలు పిలుపునిచ్చారు.

– సాక్షి, నెట్‌వర్క్



కడ్తాల్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు, కార్మికులు



కడ్తాల్: సబ్బులు, దుస్తులు పంపిణీ చేస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి



ఆమనగల్లు: జెండాను ఆవిష్కరిస్తున్న విద్యుత్ కార్మికులు



తలకొండపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయంలో...



మంచాల: మేడే వేడుకల్లో సీపీఐ నాయకులు



ఇబ్రహీంపట్నం: జెండావిష్కరణలో సీపీఎం నేతలు



తుర్కయంజాల్: కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ నేత యాదయ్య

నేడు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్‌విండో కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభిస్తున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభిస్తారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

కందుకూరు: మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం పరిధిలో ఆదివారం రాత్రి వడగళ్లు, ఈదురుగాలులతో కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలను సోమవారం జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, వ్యవసాయాధికారులు పరిశీలించారు. పంటలు నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించి పరిహారం అందేలా చూస్తామని వారు తెలిపారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, సర్పంచ్ కలమ్మరాజు, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, డైరెక్టర్ ఆనంద్, ఏఈఓ రాఘవేంద్రాచారి, బీఆర్ఎస్ నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షుడు చిర్ర సాయిలు, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు జి.సామయ్య, నాయకులు వెంకటేష్, సదానంద్‌గౌడ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించండి

మంత్రిని కలిసిన ఆలయ డైరెక్టర్లు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ పాలక మండలి డైరెక్టర్లుగా ఇటీవల నియమితులైన సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డిని నగరంలోని ఆమె నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు జ్యోతి, నాగేశ్వర్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, నవీన్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



ఉచిత భోజనం, అంబలి కేంద్రాలను ప్రారంభిస్తున్న క్లబ్ సభ్యులు

మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి

కడ్తాల్: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆమనగల్లు–రాంరెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ శిబిరం, ఈసీజీ పరీక్షా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు డిస్ట్రిక్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, సుధా దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఉచిత సంచార భోజనం అండ్ మీల్స్, అంబలి కేంద్రాలను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రఘుతో కలిసి విద్యాసాగర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, సర్పంచ్ లక్ష్మినర్సింహారెడ్డి, క్లబ్ సభ్యులు నరేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, లియోక్లబ్ అధ్యక్షుడు రాజేశ్, భాస్కర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ఓంకారం, అంజయ్య, సునంద, సత్యం, రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లింగయ్య, గంప శ్రీను, బీచ్యానాయక్, రాజేందర్, జూలురి రమేశ్, మహేశ్, పీఆర్ఓ పాషా తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పిస్తాం

చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ

తుర్కయంజాల్: మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. సోమవారం పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని 22వ వార్డు ఇందిరమ్మ కాలనీలో రూ.40 లక్షలు, నవ భారత్ కాలనీలో రూ.15 లక్షలతో వేసిన సీసీ రోడ్డు పనులను కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ కోశిక ఐలయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. అదేవిధంగా రాజ్ రంజిత్ ప్రైమ్ హోమ్స్ కాలనీలో రూ.11 లక్షలతో చేపట్టనున్న బీటీ పనులకు శంకుస్థాపన చేశారు. నవభారత్ కాలనీలో రెండు పార్కుల అభివృద్ధి కొరకు రూ.35 లక్షల నిధులను కేటాయించనున్నామని, ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.5 లక్షలను కేటాయిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు కాకుమాను మరియమ్మ, కాలనీల అధ్యక్షులు హనుమంతు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ అనురాధ

'తెలంగాణ భరోసా'కు తరలిరండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌యాదవ్

కడ్తాల్: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్, ఉపాధ్యక్షుడు మహేశ్, నాయకులు నరేశ్, ప్రశాంత్, యాదయ్య, సిద్దు, లక్ష్మీబాయి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

ఫ్లెక్సీల రగడ.. బీజేపీ నాయకుల అరెస్ట్

బడంగ్‌పేట్: బీజేపీ నాయకుల ఫ్లెక్సీలను కావాలనే తీసివేస్తున్నారని బడంగ్‌పేట కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న మీర్‌పేట పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాలతో ప్రతిపక్ష నాయకుల ఫ్లెక్సీలను అధికారులు కావాలనే తీసివేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రవికాంత్‌గౌడ్, రాకేశ్, సాయి, రాజ్‌కుమార్ తదితరులున్నారు.



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించండి

15వ రోజుకు చేరిన వీఓఏల సమ్మె



వీఓఏల నిరసన దీక్షకు మద్దతు ప్రకటించిన సర్పంచ్‌లు

తలకొండపల్లి: సమస్యల సాధనకై వీఓఏలు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె సోమవారానికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మట్లాడుతూ.... అర్హులైన వీఓఏలను సీసీలుగా గుర్తించాలని, ఆన్‌లైన్ పని భారాన్ని తగ్గించాలని, రూ.10 లక్షల ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని.. వడ్డీలేని రుణాలు మంజూర్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26,000 మంజూర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీశైలం, లలితాజ్యోతయ్య, కిష్టమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మండల అధ్యక్షుడు బాలకిష్టయ్య, కురుమయ్య, నర్సింహ, కల్పన, అరుణ, కృష్ణారెడ్డి, జ్యోత్స్న, శ్రీవాణి, అనిత, మానస, యాదమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్ నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉమామహేశ్వర దేవాలయంలో కన్యకాపరమేశ్వరి దేవీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మేయర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తౌనుపునూరి శ్రీనివాస్‌గుప్త, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ల శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శి రామచంద్రమూర్తి, సురేష్‌గుప్త, తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త, మహిళా సంఘం అధ్యక్షురాలు మంచన లక్ష్మీ, తదితరులున్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు

ఇబ్రహీంపట్నం: పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు అన్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళా కార్మికులపై వేధింపులకు పాల్పడితే శాఖాపరమైన చర్యలతోపాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ యాదగిరి, కమిషనర్ యూసుఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మురళి, న్యాయవాదులు రవి, మహేందర్ ఉన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి నాగరాజు

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయండి



సమ్మెకు మద్దతుగా మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీశైలం

సమ్మెకు మద్దతు తెలిపిన సర్పంచ్‌లు

తలకొండపల్లి: ప్రొబెషనరీ కాలం పూర్తయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారానికి 4వ రోజుకు చేరుకుంది. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సమ్మె శిబిరాన్ని సందర్శించారు. మద్దతు ప్రకటించి సంఘీబావం తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీశైలం, లలిత, జ్యోతయ్య, కిష్టమ్మ, కుమార్, రఘుపతి, సక్రి, కిషన్, రమేష్, శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నరేందర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన..

ఇబ్రహీంపట్నం: కళ్లకు గంతలు కట్టుకుని జూనియర్ గ్రామ కార్యదర్శులు సోమవారం సమ్మెలో పాల్గొన్నారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు. చర్లపటేల్‌గూడ సర్పంచ్ గీతారెడ్డి, నాగన్‌పల్లి సర్పంచ్ జగన్, చెన్నారెడ్డిగూడ సర్పంచ్ కిషన్‌నాయక్, ఉపసర్పంచ్ పరమేశ్ వీరి సమ్మెకు మద్దతు తెలిపారు.

యాచారంలో..

యాచారం: ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్ష సోమవారంతో నాలుగోరోజుకు చేరుకుంది. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని వారు కోరారు.

వడగళ్ల బాధితులకు పరిహారం అందించాలి

ఎంపీపీ కొప్పు సుకన్య

యాచారం: వడగళ్లతో నష్టపోయిన రైతులు, బాధితులకు తక్షణమే పరిహారం అందించాలని ఎంపీపీ కొప్పు సుకన్య పేర్కొన్నారు. యాచారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 117 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యాచారం మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి, చింతపట్ల తదితర గ్రామాల్లో నెలకింద కురిసిన వడగళ్ల వానకు పంటలు నష్టపోవడంతో పాటు, దాదాపు 500కు పైగా రేకుల ఇళ్లకు రంధ్రాలు పడి పాడైనట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దళితబంధు పథకం అమలులో అక్రమాలు జరుగుతున్నాయని ఎంపీపీ మాట్లాడుతుండగా.. బీఆర్ఎస్ శ్రేణులు ఆమె ప్రసంగాన్ని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు జోక్యం చేసుకుని అందరినీ శాంతింపజేశారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, తహసీల్దార్ సుచరిత, ఎంపీడీఓ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సమితి చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, యాచారం పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్య